శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## విగ్రహం ఊరేగింపులో అపస్మృతి

### - బీటెక్ విద్యార్థి మృతి - శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** :వినాయకుని నిమజ్జన ఊరేగింపు సందర్భంగా యువకులు, కార్యని ర్వాహకులు ఉత్సాహంగా పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఊరేగింపు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సమీపంలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ వైరు షాక్‌కు గురై బీటెక్ చదివే వి ద్యార్థి ఎం. మనోజ్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా మరో నలుగురికి గాయాలపాలైన సంఘటన కోవూరు మండలం గంగ వరం గ్రామంలో ఆదివారం నెలకొంది. గంగవరం గ్రా మంలో ఇటీవల వినాయకచవితి పర్వదినం సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ట్రాక్టర్‌లో విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆకట్టుకునే విధంగా పూల అలంకరణ చేసి పెన్నానదిలో నిమజ్జనం చేసేందుకు ఆదివారం బయలుదేరారు. ఈ నేపథ్యంలో గంగవరం బట్టీల ప్రాంతంలో 33/11 విద్యుత్ వైరు షాక్‌కు గురై మనోజ్‌కుమార్ మృతిచెందగా.. మరో నలుగురికి గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స నిమిత్తం నెల్లూరు ఆస్పత్రికి తరలించారు. మనోజ్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్ పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడు మనోజ్‌కుమార్ ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. చెట్టంత కొడుకును పోగొట్టుకున్న ఆ కుటుంబ సభ్యులు రోధన ఆస్పత్రి ప్రాంతంలో వర్ణణాతీతంగా మారింది. అప్పటివరకు ఎంతో ఉత్సాహంగా ఉన్న యువకులు ఈ విద్యుత్ షాక్‌తో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మొత్తం మీద గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## ఏసీస్టేడియంలో జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్ క్రీడాకారుల ఎంపికలు

**నెల్లూరు,సెప్టెంబరు24 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నేడి నుండి నాలుగురోజులపాటూ తమ అసోసియేషన్ ఆధ్వర్యం లో అండర్-14,అండర్-17 విభాగాల్లో వివిధ క్రీడాశాల్లో జిల్లాస్థాయి జట్ల ఎంపి కలను నిర్వహించనున్నామని స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కార్య దర్శి ఎన్.వి జయ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 25వ తేదీ ఖోఖో, బేస్‌బాల్, క్రికెట్, ఫుట్‌బా ల్,బాట్మింటన్, జిమ్నాస్టిక్స్, టేబుల్ టెన్నిస్ లో ఎంపికలను జరుగుతా య న్నారు. 26వ తేదీ కబడ్డీ ,త్రోబాల్, రగ్బీ, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, టెన్నిస్, టెన్ని కాయిడ్, తైక్వాండోలో ఎంపికలు ఉంటా య న్నారు. అలాగే 27వ తేదీ వాలీబాల్, బాస్కెట్‌బాల్,హాకీ, స్విమ్మింగ్, చెస్, జూడో, నెట్‌బాల్, పెన్సింగ్ క్రీడల్లో ఎంపి కలను ఉంటాయన్నారు. చివరిరోజైన 29న సాఫ్ట్‌బాల్, రోప్ స్కిప్పింగ్, హ్యాం డ్‌బాల్, ఆర్చరీ, సైక్లింగ్, యోగా, స్కేటింగ్, రైఫిల్‌షూటింగ్‌లో ఎంపికలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అందరూ పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయ్యాలని ఆమో కోరారు.

## సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు



**ఇందుకూరుపేట, సెప్టెంబరు 24,ప్రభాతవార్త** మండలంలోని పల్లిపాడు గాంధీజీ సత్యాగ్రహ ఆశ్రమంలో ఆదివారం సర్వమత ప్రార్ధనలు జరిపారు. ముందుగా మహేష్, స్పందన మహాత్మాగాంధీ విగ్రహానికి, పొనక కనకమ్మ విగ్రహానికి ఖాదీ వస్తువు, నూలు మాల సమర్పించారు. కోర్ కమిటీ సభ్యులు గంపల మంజుల స్కూల్ విద్యార్థులకు మహాత్మా గాంధీ ఆశయాలు గురించి వివరించారు. అనంతరం నెల్లూరు ప్రియదర్శిని లయన్స్‌క్లబ్ ఇమిడియట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ ఎంజేఎఫ్ లయన్ సువర్ణ శేషాద్రి, లయన్ దీప్తి శేషాద్రి, లయన్ రేణుకగ్రంధి, వెంకటేశ్వర్లు స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేశారు. అనంతరం ఆశ్రమంలో మొక్కలు నాటారు. స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ వాకర్స్‌అసోసియేషన్ అధ్యక్షులుగా నరసింహ



**నెల్లూరు,సెప్టెంబరు24 ప్రభాతవార్త-విద్య** మహాత్మ గాంధీనగర్ పార్క్‌లో ఆదివారం వార్స్ అసోసియేషన్ నూతన కమిటిని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా ఎంఎల్ నరసింహయాదవ్, ప్రధానకార్యదర్శిగా ఎస్.డి.మీరా మోహిద్దీన్, కోశాధికారిగా వి.విజయ్‌కుమార్‌లు ఎంపికైయ్యారు. అలాగే నూతన కమిటీకి గౌరవాధ్యక్షులుగా మాజీ డిప్యూటీ మేయర్ మాదాలవెంకటేశ్వర్లు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అద్యక్షులు నరసింహయాదవ్ మాట్లాడుతు కార్పోరేషన్ సిబ్బంది, దాతల సహకారంతో పార్కును సుందరవనంగా తీర్చిదిద్దేందుకు కృష చేస్తామని తెలిపారు. వాకర్స్‌కు మంచి సౌకర్యాలు కల్పించేదుకు తన వంతు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం నూతనకమిటీ సభ్యులుగా ఎంపికైన 34మంది ప్రమాణస్వీకరాం చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపకులు మస్తాన్‌గౌడ్, ఎం.రవీంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సంయుక్త మండల సమావేశం



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 24,ప్రభాతవార్త** పంచాయతీలో సంయుక్త సమావేశం, 2024 ప్రజా ప్రభుత్వ స్థాపనకు కార్యచరణ సమావేశాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు, స్థానిక జనసైనికులు, ఇందుకూరుపేట జనసేన నాయకులు గుడి హరిప్రసాద్‌రెడ్డి సారథ్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జనసేన పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆదివారం మొదటి విడత, సర్వేపల్లి నియోజకవర్గానికి ఈశాన్యంలో ఉన్నటువంటి తోటపల్లిగూడూరు మండల తోటపల్లిపంచాయతీలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నెల్లూరు జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు గుడి హరిరెడ్డి రావడం చాలా సంతోషకరమైన విషయం అని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు రవికుమార్, శరత్, ఆర్ఎంపీ విజయ్, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, చిరంజీవి యువత అధ్యక్షులు ఖాజా, పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు అశోక్, వెంకటాచల మండల కార్యదర్శి శ్రీహరి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మల్లి అంకయ్య, సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పొర్తి నాగరాజులు డిమాండ్ చేశారు. ఏఐటియుసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ఆదివారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంకయ్య, నాగరాజులు మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ రోజు ఆందోళన కార్యక్రమం నిర్వహించి మానవహారం చేపట్టడం జరిగిందన్నారు. సెప్టెంబరు 25న జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాలు అందజేస్తామన్నారు. ఈ నెల 26న రీజనల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందన్నారు. కావలి పురపాలక సంఘ కార్యాలయంలో కార్మికుల సమస్యలపై గతంలో అనేక మార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయినా పెండింగ్ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆ హామీని మరిచిపోయారని విమర్శించారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని, జిపిఎఫ్ ఖాతాలను ఓపెన్ చేయాలని, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.క్లాప్ ఆటో డ్రైవర్లకు, స్కూల్ స్వీపర్లకు వేతనాలు పెంచాలని,డైలీ వేజ్ కార్మికులను ఆప్కాస్ నందు చేర్చాలని కోరారు. యుఎఎన్ నెంబరుకు కార్మికుల ఆధార్ లింక్ చేయాలని, 60 సంవత్సరాలు నిండిన కారణంగా తొలగించిన కార్మికుల ఇపిఎఫ్ సెటిల్‌మెంట్ చేయాలని, వారి స్థానంలో వారి పిల్లలను ఆప్కోస్‌లో పెట్టుకోవాలని, ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు ప్రభుత్వ జివో ప్రకారం జీతాలు ఇవ్వాలని. కావలి పట్టణ జనాభా, విస్తీర్ణం మేరకు తగిన సిబ్బందిని తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, పట్టణ అధ్యక్షులు యెండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్, ప్రభావతి, రాజేష్, గుంజి అంకయ్య, పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## వందేభారత్ రైలుకు కావలిలో స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు కావలి రైల్వే స్టేషన్‌లో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జెండా ఊపి స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రయాణికుల సౌకర్యార్థం అత్యంత టెక్నాలజీ కల్గిన వందేభారత్ రైలును తీసుకురావడం అభినందనీయమన్నారు.ఈ రైలు విజయవాడ నుండి చెన్నైకు వెళ్తం దన్నారు. ఈ రైలుకు కావలి రైల్వే స్టేషన్‌లో స్వాగతం పలకడం జరిగిందన్నారు. ఈ

# దివ్యాంగుల ఆదరణ సామాజిక బాధ్యత : మంత్రి కాకాణి



**వెంకటాచలం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** దివ్యాంగులకు అండగా ఉంటు వారికి మానసిక స్థైర్యాన్ని కల్పించాల్సన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్క రిపైన ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కున్నారు.ఆదివారం వెంకటా చలం లోని దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి పునరావస ,సాధికార సమ్మేళన కేంద్రం లో భారతీయ కృత్రిమ అవయవాల తయారి సంస్థ అలిన్‌కో వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతి ఎంపి గురుమూర్తి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణ మ్మ,జాయింట్ కలెక్టర్ పూర్ణానాద్‌తో కలిసి పాలొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు సర్వేపల్లి నియోజకవర్గంలో పర్యటించినప్పుడు అనేక మంది దివ్యాంగులు సైకిళ్ళు,ఎలక్ట్రికల్ మోటార్‌బైకులు కావాలని వినతులు రావడం జరిగిందని అన్నారు. వాటిని దృష్టిలో పెట్టుకొని దివ్యాంగులకు అండగా నిలవాలన్న ఆలోచనతో తిరుపతి ఎంపి గురుమూర్తి సహకారంతో సర్వేపల్లి నియోజకవర్గంలోని 222 విభిన్న ప్రతాభివంతులను గుర్తించి వారికి 38 లక్షల విలువ చేసే 316 రకాల పరికరాలు అందజేయడం జరిగిందని అన్నారు. భగవంతుడు చేసిన చిన్న లోపం వల్ల కొందరు దివ్యాంగులగా పుట్టడం జరుగుతుందని అన్నారు. వారికి అండగా ఉంటే మానసిక స్థైర్యాన్ని కల్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. భారతీయ కృత్రిమ అవయవాల తయారు సంస్థ అలింకో వారు,ఎంపి నిధుల నుండి సర్వేపల్లి నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఉపకరణాలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మనం చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఒక ఎత్తు అయితే దివ్యాంగులకు అందజేసే సేవలు ఒక ఎత్తు అన్నారు.సాటి మానవునికి వ్యక్తిగతంగా సహాయం చేసే అవకాశం వస్తే అది నిజమైన మానసిక తృప్తిని ఇస్తుందని మంత్రి అన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు జిల్లా స్థాయిలో అందుబాటులోకి తీసుకొని వచ్చి కోరిన దివ్యాంగులకు ఉపకరణాలు అందజేయడం జరిగిందని అన్నారు.రానున్న రోజులలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు దివ్యాంగులకు సంబందించిన ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నా రు. ఎంపి మాట్లాడుతు 222 విభిన్న ప్రతిభావంతులకు వారికి అవసరమైన ఉపకరణాలు పంపిణి చేయడం వలన వారి జీవితం గతంలో కంటే మెరుగుగా ఉంటుందని అన్నారు.ఉపకరణాలు పొందిన వారు జాగ్రత్తగా ఉపయోగించుకున్నట్లు అయితే దైనందిన జీవితంలో బాగా ఉపయోగపడుతాయని అన్నారు.ప్రతి ఒక్క దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలిచి వారికి అన్ని రకాల సేవలలో తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సిఆర్‌సి డైరక్టర్ రాజుమణిపాల్,అలింకో సిఇఒ రవిశంకర్, జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, వికలాంగుల శాఖ ఏడి అక్బర్ ఆలీ,డిఆర్‌డిఎ పీడి సాంబశివారెడ్డి, తహసిల్దారు కృష్ణా, ఎంపిడిఒ రమేష్ ,ఐదు మండలాల వైసిపినాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన స్తంభ ప్రతిష్టాపన



**నెల్లూరు,సెప్టెంబరు24 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం స్తంభ ప్రతిష్టాపనను కన్నుల పండుగలా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించి భక్తులు తీర్ధ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డిరం గారెడ్డి పాల్గొని మాట్లాడారు. అక్టోబరు 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు 49వ శ్రీదేవీ శరన్న వ రాత్రుల మహోత్సవాన్ని జరుపుకోవటం జరుగు తుంద న్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని నేడు ఆలయంలో స్తంభ ప్రతిష్టాపన చేయటం జరిగిం దన్నారు. అనంతరం పారిశ్రామిక్తవేత్త సన్నపురెడ్డి పెంచలరెడ్డి మాట్లాడుతు అమ్మవారి శరన్నవరాత్రుల సందర్భంగా మాలధారణ కార్యక్రమాన్ని చేపట్టను న్నామన్నారు. భక్తులు అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రుల కావానలి ఆయన ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారి ఉత్సవాలకు సంభదించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి, దేవస్థానం చైర్మన్ రత్నం జయరాం, జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, 28వ డివిజన్ ఇన్‌ఛార్జ్ మధన్‌మోహన్‌రెడ్డి, సయ్యద్‌మెబీనా, పేర్నాటి కోటేశ్వరరెడ్డి , యేసునాయుడు, హరిబాబు, సూరిబాబు, ఈఓ వెంకట శ్రీనివాసులురెడ్డి, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకి అతీతంగా "వందేభారత్" కు ఘనస్వాగతం పలికిన నాయకులు



**నెల్లూరు,సెప్టెంబరు24 ప్రభాతవార్త-విద్య** విజయవాడ నుండి నెల్లూరు, రేణిగుంట మీదుగా చెన్నై వెళ్ళే ప్రయాణీకుల సౌకర్యార్ధం నూతనంగా ఏర్పాటుచేసిన విజయవాడ-చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తొలిసారిగా ఆదివారం సాయంత్రం నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌కు చేరుకున్న సందర్భంగా వైకాపా, బిజేపీ నాయకులు పర్టీలకు అతీరంగా కలిసి ఘనస్వాగతం పలికారు. జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షులు వంశీదర్‌రెడ్డిలు వంధేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనం అరుణమమ్మ మాట్లాడుతు విజయవాడనుండి కేవలం 6 గంటల వ్యవధిలో చెన్నై చేరుకోనేందుకు ఈ రైలు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. అలాగే నెల్లూరు నుండి తిరుపతి వెళ్లే వారు కేవలం గంటా 15 నిముషాల నిడివిలో రేణిగుంట చేరుకోవచ్చుని దీంతో ఎంతో సమయం ఆదా అవుతుందన్నారు. రానున్నరోజుల్లో మరిన్ని రైళ్ల ఏర్పాటుచేయ్యాలని కోరారు. బిజేపి నాయకులు మాట్లాడుతు ఇతర దేశాలకు దీటుగా స్వదేశీ పరిజ్ఞానంతో ఇంతటి విజయవంతమైన రైళ్లను ప్రవేపెట్టిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని, ప్రధాన మోదీ కృషిని యావత్ ప్రపంచం అభినందిస్తుందన్నారు. అనంతరం రైలులో ప్రయాణీకులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. వందేభారత్ రైలు నెల్లూరు కు మెట్టమెదటిసారి చేరుకోవటంతో ఈ రైలును చూసేందుకు ప్రజలు భారీగా రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. యువత ఈ రైలుతో సెల్ఫీలు దిగేందుకు బారులు తీరారు. బిజేపి నాయకులు పి.సురేంద్రర్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, యశ్వంత్‌సింగ్, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా.. వ్యక్తి మృతి

**సైదాపురం, సెప్టెంబరు 24,ప్రభాతవార్త** మండల పరిధిలోని మర్లపూడి గ్రామ సమీపంలో ఆదివారం అదుపు తప్పి ఆటో బోల్తా పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రాపూరు మండలం జోరేపల్లి గ్రామంలోని హరిజనవాడకు చెందిన కటకం పెద్దపెంచిలయ్య(53) వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారంగా ఆటోను నడుపుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం పెంచలయ్య ఆటో నడుపుకుంటూ జోరేపల్లి గ్రామం నుంచి మర్లపూడికి వెళ్తుండగా దిగువ మర్లపూడి సమీపంలో అదుపు తప్పి ఆటో బోల్తా పడటంతో దీంతో దీంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు రాపూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సైదాపురం ఎస్సై చల్లా వాసు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మెట్ట ప్రాంతం విఏఏలను డెల్టాకు తరలించడం అన్యాయం




**ఉదయగిరి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** ఉదయగిరి మండల సబ్‌డివిజన్ పరిధిలో మొత్తం 5 మండలాలకు కలిపి రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుమారు 70 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ 5 మండలాల నుండి 38 మందిని డెల్టా ప్రాంతాలకు మారుస్తు వ్యవసాయా ఉన్నతాధికారులు నిర్ణయిం తీసుకున్నారు.ముఖ్యమంగా ఉదయగిరి మండలంలో పనిచేస్తున్న 12 విఏఏలను డెల్టా ప్రాంతానికి తరలించడం మెట్ట ప్రాంత రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు.మెట్ట ప్రాంతమైన ఉదయగిరి మండలంలో జొన్న, మొక్క జొన్న,వరి,మినుము,పసుపు,శనగ,సజ్జ,పొద్దు తిరుగుడు వంటి పంటలను సాగు చేస్తున్నారు.కేవలం ఈ పంట నమోదు ఆధారంగా పోస్టులు తొలగించడం అన్యాయం అని రైతులు ఆవేదన వ్యక్త పరిచారు.రైతు భరోసా కేంద్రాల నుండి విత్తనాల పంపిణీ ,ఎరువుల పంపిణీ రైతు భరోసా పథకం ,పిఎం కిసాన్,వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు సేవలు చేస్తున్న విఏఏలను మెట్ట ప్రాంతమైన దుర్భిక్ష ప్రాంతమైన ఉదయగిరి మండలం నుండి డెల్టా ప్రాంతాలకు మార్చి రైతులను ఇబ్బందులు పాలు చేయడమేనని ,ఈ ప్రాంతానికి తీరని అన్యాయమని వారు వాపోయారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మెట్ట ప్రాంత రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## మండలంలో తహసిల్దారు సుడిగాలి పర్యటన



**సంగం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** సంగం మండలం వంగల్లు గ్రామం రహదారిలో ధాన్యం రాశులను తహసిల్దారు నాగరాజు పరిశీలించారు. రైతులను ధాన్యం గురించి,వాటి ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్నారెడ్డిపాలెం గ్రామంలో రైతులతో రీ సర్వేపై రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులు తప్పకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# సైకో జగన్‌మోహన్‌రెడ్డిని సాగనంపాలి



**ఉదయగిరి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి సెంటర్‌లో తెలుగు దేశం పార్టీ జాతీయనాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ను నిరసిస్తు ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు కాగడాల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈకార్యక్రమంలో భాగంగా ఉదయగిరిలోని ఎస్‌టి కాలనీ నుండి బస్టాండ్ సెంటర్ వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు భారీగా తరలిరాగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్య క్రమంలో ఆయన మాట్లాడుతు రౌడికి అబివృద్ధి ప్రధాతకు మద్య జరుగుతున్న ఈ యుద్దంలో తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు కాబడ్డాడని ఆయన విమర్శించారు.కక్ష పూరితంగా కేసులు బనాయించి తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేయాలని సైకో జగన్‌మో హన్‌రెడ్డి కలలు కంటున్నాడని బొల్లినేని రామారావు తీవ్ర పదజాలంతో విరుచుపడ్డారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల అండదండలు పుష్కలంగా ఉన్నాయని చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌కి చేసిన అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అబివృద్ధిని ప్రపంచం గుర్తుంచిందని రాజకీయ అనుభవం పుష్కలంగా ఉన్న చం ద్రబాబునాయుడు ఎలాంటి తప్పు చేయలేదని తెలిపారు. చంద్రబాబునాయుడ్ని జైలులో పెట్టి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం స్వీట్లు పంచుకోవడం చూస్తుంటే సైకో లక్షణాలు ఉన్న ప్రభుత్వంగా కనబడుతుందని రాబోయే 2024 ఎన్నికలలో ఈ ప్రభుత్వాన్ని గద్దెదించకపోతే రాష్ట్రం రౌడిల చేతులలోకి వెళుతుందని అభివృద్ధి మాట పక్కనబెడితే ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు.నారాలోకేష్ యువగళం పాదయాత్రతో వైసిపి ప్రభుత్వానికి చెమట్లు పట్టాయని చేసిదిలేక ప్రభుత్వం లోని కొంతమంది వైఎస్ జగన్‌కి సహకరించి అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడ్ని అరెస్టు చేస్తే తెలుగుదేశం పార్టీ బయపడుతుందని అలాంటి బెదిరింపులకు బైపడే పార్టీ తెలుగుదేశం నారాచంద్రబాబునాయుడు నాయకత్వం కాదని వైసిపి నాయకులు గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. అక్రమంగా అరెస్టు అయిన చంద్రబాబునాయుడు బైటకు వచ్చే వరకు ప్రజలతో కలిసి ఆందోళనకు,దర్నాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్,మన్నెటి వెంకటరెడ్డి,రియాజ్, శివా,బొజ్జా నరసింహులు,మండల పార్టీ కన్వీనర్ బయ్యన్న,తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో అన్నదానం



**బిట్రగుంట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరులోని భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదరణ కేంద్రంలో విజయవాడకు చెందిన వెంకట మహేశ్వర్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బి.సామ్రాజ్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలికి చెందిన శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి, ఆదరణ కేంద్ర నిర్వాహకులు కె.సింహాద్రిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధులకు వీడ్కోలు



**బిట్రగుంట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** బోగోలు మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు కొన్ని గ్రామాలలో ఏడు రోజులు పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆదివారం ఘనంగా వినాయక ప్రతిమలకు వీడ్కోలు పలికారు. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజాదికాలు ముగించుకున్న ప్రతిమలను మండలంలోని తాటిచెట్లపాళెం సముద్ర తీరాన నిమజ్జనం చేశారు. బోగోలు చర్చి వీధిలో ఏర్పాటు చేసిన విఘ్నేశ ప్రతిమకు నిమజ్జనంకు ముందు 101 ప్రసాదాలతో నైవేద్యాన్ని ఇవ్వడం విశేషం.

## వందేభారత్‌కు స్వాగతం పలికిన బిట్రగుంట ప్రజలు



**బిట్రగుంట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో విజయవాడ నుండి రేణిగుంట మీదుగా చెన్నై చేరుకునే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రయాణికులు, ప్రజలు సందర్శించేందుకు ఆదివారం తాత్కాలికంగా నిలిపిన వందేభారత్ రైలుకు ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తహాశీల్దార్ హేమంత్‌కుమార్, ఎండివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, స్టేషన్ సూపరింటెండెంట్ మురళిధర్‌లు స్వాగతం పలికారు. మండల బిజెపి అధ్యక్షులు నూక సాని శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు, కార్యకర్తలు పార్టీ జెండాలు చేతపట్టుకొని స్వాగత కార్యక్రమాలలో పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో గతంలో మాదిరిగా రాజ్యసభ సభ్యులు బీద మస్తా న్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొనపోవడం, బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో కనీస సౌకర్యా లైన రిజర్వేషన్ కార్యాలయం తీసివేయడం, టికెట్ బుకింగ్ కార్యాలయాన్ని ప్రైవేట్‌కు అప్పగించడంతో ఈ ప్రాంత ప్రజలు ఈ రైలు స్వాగతానికి పెద్దగా ఆసక్తి కనపర్చలేదు.

## చంద్రబాబుకోసం ఎదురు చూస్తున్న తెలుగుప్రజలు;బొల్లినేని



**కలిగిరి, శప్టెంబర్24, ప్రభాతవార్త;** స్కిల్‌స్కామ్‌లో అక్రమంగా అరెస్ట్‌చేసి జైలు పాలైన చంద్రబాబు నాయుడుకోసం తెలుగుప్రజలు ఎదురు చూస్తున్నారని తెలుగుదేశంపార్టీ ఉదయగిరి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామా రావు తెలిపారు. ఆదివారం కలిగిరిలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షల్లో బొల్లినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపరులు బయట తిరుగుతుంటే నీతిపరుల, నిజాయితీపరులు జైలో ఉండడం తెలుగు ప్రజలు జీర్నించుకోలే కున్నారన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా త్వరలో జైలు నుండి బయటకు రానున్నారని ప్రజలు అధైర్య పడవద్దంటూ బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బిజ్జం క్రిష్టారెడ్డి, కొండపల్లి వెంకట్రావు, అంకిరెడ్డి, పేరేచర్ల సుబ్బారావు, కొండపనాయుడుతదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష మోడల్ క్యాంపు ఈ నెల 26న



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయ తీలో ఈ నెల 26వ తేదిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మోడల్‌గా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆ రోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో ఈ ఆరోగ్య శిబిరానికి సంబంధించిన చేపట్టిన ఏర్పాట్లపై ఎంపీడీవో, ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లు ఉంటారని, ఈ శిబిరాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు కావాల్సిన వైద్య సేవలను వారి ఇంటి ముంగిటికే అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి మంచి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ, లెప్రసీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి, ఎంపీడీవో శ్రీహరి, ఇనమడుగు ప్రాథమిర ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ రవిబాబు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## అక్షర చైతన్యం పరీక్షలు



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 24,ప్రభాతవార్త** మండలంలో ఆది వారం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, వయోజన విద్య ఆంధ్రప్రదేశ్ వారి సంయుక్త నిర్వహణలో ప్రాధమిక అక్షరాస్యత పరీక్ష జరిగింది. వరిగొండ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎంఈఓ-2 డి.జయరామ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలు తెలుసుకోవడం, సంబంధిత ధృవపత్రాల ను చదివి కనీసం సంతకం చేయడం వంటి కార్యక్రమంలో భాగంగా ఈ అక్షర చైతన్యం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదివారం తోటపల్లిగూడూరు మండలంలో 43 పరీక్ష కేంద్రాలలో 1282 మంది పరీక్ష రాస్తున్నట్లు తెలియజేశారు. మండల ప్రజాపరిషత్ ప్రాధమి కోన్నత పాఠశాల సౌత్ ఆములూరు నందు 95శాతం పరీక్షకు హాజరైనట్లు పరీక్ష కేంద్ర పర్యవేక్షకులు షేక్ అహ్మద్ భాషా తెలిపారు. సౌత్ ఆములూరులోని పరీక్ష కేంద్రంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కే.సునీజ, డిజిటల్ అసిస్టెంట్ బి.మస్తాన్ పరీక్ష నిర్వహించారు. 95 శాతం పరీక్ష రాసేందుకు సౌత్ ఆములూరు గ్రామ వాలంటీర్లు గ్రామస్తులను చైతన్య పరచడం జరిగిందని, సచివాలయ సిబ్బంది తెలియజేశారు.

## గణేష్ లడ్డు రూ. లక్షా 10 వేలకు కైవసం



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం పెద్దపడుగుపాడు ప్రాంతంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా వినాయకుని వద్ద ఉంచిన లడ్డు వేలంపాటను నిర్వహించారు. ఈ లడ్డు వేలంపాటలో స్థానిక పడుగుపాడుకు చెందిన బత్తల శ్రీనివాసులు రూ. లక్షా 10 వేలకు కైవసం చేసుకున్నారు. ఈలడ్డు ను దక్కించుకునేందుకు పోటాపోటీగా వేలంపాటలో అ నేకమంది ఆ ప్రాంతవాసులు పాల్గొన్నారు. లడ్డు కైవసం చేసుకున్న శ్రీనివాసులు లడ్డుతో ఆ ప్రాంతంలో ఊరేగారు.

## ఘోర పరాజయం పాలు కానున్న వైసీపీ



**నెల్లూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలు కానుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఆదివారం కేవిఆర్ పెట్రోలు బంకు సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 12వ రోజు దివ్యాంగులతో శ్రీధర్‌రెడ్డి దివ్యాంగులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులు, వేధింపులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరన్నారు. వైసీపీ ఇలాగే పరిపాలనను కొనసాగిస్తే ప్రజా ఉద్యమాలను కూడా చవిచూడాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే వైసీపీ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. ఎక్కడికి పోయినా చంద్రబాబునాయుడుకి జనం నీరాజనాలు పలుకుతున్నారని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, చేజర్ల మహేష్, సారంగం గున్నయ్య, కోటిరెడ్డి, యానాదిరెడ్డి, సిహెచ్ లక్ష్మిరెడ్డి, మేకల మధు, వి రమేష్‌చౌదరి, చెన్నారెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, టిఎస్ శ్రీనాథ్, హరికృష్ణ, కుమార్ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లా దయతో చంద్రబాబు విడుదల అవుతాడు



**నెల్లూరు టౌన్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** అల్లా దయతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు త్వరలోనే విడుదల అవుతాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దర్గామిట్టలో ఉన్న బారాషాహిద్ దర్గాలో మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరి కోరికను అల్లా తీరుస్తాడని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశాడు, ఈ వైసీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి హయాత్‌బాబా, నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, నగర పరిశీలకులు కరిముల్లా, కాకర్ల తిరుమలనాయుడు, మొయినుద్దీన్, ఆకుల హనుమంతురావు, జాఫర్‌షరీఫ్, జహీర్, కొల్లూరి విజయ, పొత్తూరు శైలజ, హరిబాబు, ఐటిడీపీ రసూల్, నన్నేసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విహార యాత్ర



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పైడారవీంద్రబాబు ఆధ్వర్యంలో విహారయాత్రకు తరలి వెళ్లారు. పెంచలకోనలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మహిళలకు పెద్దఎత్తున ఆటలపోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి బహుమతి ప్రధానం చేశారు. శ్రీ అష్టలక్ష్మీపీఠం స్వామి వారు " శ్రీ పీతాంబరం రఘునాద ఆచార్యస్వామి " వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో లోకకళ్యాణార్థం ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్లు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాసా జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం



**కావలి రూరల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రవి నర్సింగ్ హోమ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రాల సహకారంతో కావలి పట్టణంలోని శ్రీ శ్రీనివాసా జూనియర్ కళాశాలలో ఆదివారం 6వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జి.వంశీ, బి.శ్రీనాథ్, జి.హజరత్, ఐ.శివరఘునాథ్, బి.భాగ్యరాజ్, జి.అనిలకుమార్, ఎన్.నరేష్, యం.సుజన్, టి.శివకుమార్, యం.క్రిష్ణకిశోర్ దాతృత్వంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్యశిబిరాన్ని డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ సుధీర్‌కుమార్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ సుధీర్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఉమాచంద్‌లు పాల్గొని వైద్య సేవలందించారు. షుగర్, బిపి తదితర వ్యాధుల నియంత్రణకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా నిర్వహించిన 6వ వైద్యశిబిరంలో పాల్గొని వైద్య సేవలందించిన వైద్య బృందానికి, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల నిర్వాహకులకు, రెడ్‌క్రాస్ సిబ్బందికి, వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్కరణ పేరుతో ప్రజల నుండి దోపిడీ



**కావలి,సెప్టెంబరు 24 ప్రభాతవార్త** విద్యుత్ సంస్కరణ పేరుతో ప్రభుత్వం ప్రజల నుండి దోపిడీ చేస్తుందని వామపక్ష పార్టీల నేతలు విమర్శించారు. సిపియం పార్టీ కార్యాలయంలో ఆదివారం వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో సిపియం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు కె.నాగరాజు, సిపిఐయంయల్ నాయకులు కె.లక్ష్మిరెడ్డి, సిపిఐయంయల్ న్యూడెమోక్రసీ నాయకులు కరవది భాస్కర్‌లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలలో భాగంగానే కరెంటు చార్జీలను మన రాష్ట్ర ప్రభుత్వం పెంచుతుందన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పెద్దగా ఒరిగిందేమి లేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాగేసుకుంటున్నారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు అనేక సార్లు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. ట్రూ అప్ చార్జీలు, ఇతర చార్జీల పేరుతో 100 రూపాయలు వస్తున్న కరెంటు బిల్లు ఇప్పుడు సుమారు 300 రూపాయలు వస్తుందన్నారు. 300 రూపాయల బిల్లు 600కు చేరిందన్నారు. ఇప్పుడు మరలా స్మార్ట్ మీటర్లు విధానం తీసుకొచ్చి మరో మోయలేని భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తుందన్నారు. మన ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమాన్ని వదిలి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆదాని జపం చేస్తూ పరిపాలన సాగిస్తున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకొని పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు పెట్టే విధానం ఉపసంహరించుకోవాలన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రపంచ బ్యాంక్ విధానాలలో భాగంగా విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజలు తీవ్రమైన పోరాటాలు చేసి ఆ పార్టీని ఇంటికి పంపడం జరిగిందని గుర్తు చేశారు. మీరు కూడా కరెంటు చార్జీలు పెంచితే అదే మూల్యం చెల్లించుకోకతప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు ఎల్.శ్యామల, సిఐటియు నాయకులు పి.తిరుపాలు, ఎఐటియుసి నాయకులు మల్లి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలన భూస్థాపితం కావడం తధ్యం

### అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల కావాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో కోవూరు వీరాంజనేయస్వామి గుడి వద్ద నుండి జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధి వరకు నాయకులు పాదయాత్ర చేశారు. బుచ్చిరెడ్డి పాళెం మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, జిల్లా బిసి సంఘం నాయకులు బత్తల హరికృష్ణా, ఇందుకూరుపేట మండల నాయకులు వీరేంద్రచౌదరి, కోవూరు నాయకులు వెంకటేశ్వర్లు రెడ్డి, కొడవలూరునాయకులు అమరేంద్రరెడ్డి, విడవలూరు నాయకులు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలతో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మానాయకులు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదేశానుసారం ఈ పాదయాత్ర చేసినట్లు వారు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి రాక్షసపాలన సాగిస్తున్నారని విమర్శించారు. మానాయకుడు చంద్రబాబునాయుడ్ని కక్షతో అరెస్టు చేయించారని వారు ఆరోపించారు. ప్రతిపక్షాలను అణిచివేసే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి అక్రమ అరెస్టు చేస్తున్నాడని అన్నారు. చంద్రబాబునాయుడుకి దైవబలం కావాలని ఈ పాదయాత్ర చేసినట్లు తెలిపారు. అతికొద్దిరోజులలో చంద్రబాబునాయుడు సుప్రీం కోర్టు నుండి విడుదల కానున్నట్లు వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ప్రతిది గమనిస్తున్నారని వైసిపి అరాచక పాలన తొందరలోనే భూస్థాపితం కావడం తధ్యమని అన్నారు. ప్రభుత్వాన్ని ఎవ్వరు ప్రశ్నించినా వారిపై కేసులు పెట్టడం వారిని నానా ఇబ్బందులకు గురి చేయడం వైసిపి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలోనే భూస్థాపితం చేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో మల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవారి సన్నిధిలో చంద్రబాబునాయుడు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తాళ్ల నరసింహస్వామి, మహేష్‌నాయుడు, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, ఉమయ్యస్వామి, దశరద్, శంకర్, పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## స్కూటర్ మెకానిక్‌స నూతన కార్యవర్గం ఏర్పాటు



**ఆత్మకూరు, సెప్టెంబర్24,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గం స్థాయి స్కూటర్ మెకానిక్స్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఇప్పటికే ఉన్న విక్రమ సింహపురి టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అనుబ్దంగా వారి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గం నూతన కార్యవర్గాన్ని ఏర్పరచుకొని కార్యవర్గకార్యాచరణ కార్యక్రమం కొరకు ఆత్మకూరు పట్టణంలోని త్రికోటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు పట్టణ ప్రముఖులైన వెంకటేశ్వర హాస్పిటల్ వైద్యశాల ఎండి డాక్టర్ జె.ప్రణీత్ , ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.వేణు, ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు పట్టణంలోని హీరా హోండా, బజాజ్, టివిఎస్ షోరూమ్‌ల యాజమాన్యం పలు ఆటో ఫైనాన్స్ నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు స్కూటర్ మెకానిక్ లు హాజరయ్యారు. ఈకార్యక్రమానికి ముందు ఆత్మకూరు ఆర్టీసి డిపో నుండి కార్యక్రమాన్ని త్రికోటేశ్వర కళ్యాణమండపం వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పాల్గొన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని టూవీలర్స్ సంఘ సభ్యుల కార్యవర్గం ఏర్పాటు కావడం సంతోషకరమని ఈకార్యవర్గ సభ్యులకు ఏదైనా ప్రమాదం సంభవించిన సమయంలో తన నుండి పూర్తి సహకారం , రాయితీ వైద్యం అంది స్తామన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కాంతయ్య, అన్వర్‌బాష ఆత్మకూరు కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు మతిన్, హాసీన్‌లు మాట్లాడారు. మెకానిక్స్ నూతన కార్యవర్గంలో 75మంది సభ్యులు సభ్యత్వం తీసుకున్నారు. వీరందరికి అతిథులచే ఐడికార్డులను అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. నూతన కార్యవర్గ సభ్యులను కూడా సన్మానించారు.

## సేవా పక్షోత్సవ కార్యక్రమాలు



**వింజమూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదినోత్సవం సందర్భంగా సేవా పక్షోత్సవాల కార్యక్రమం పేరుతో బిజెపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కదిరి వెంకటరంగారావ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో వలసలు వచ్చి నివసిస్తున్న వారి వద్దకు బిజెపి నేతలు వెళ్ళి వారి కష్టసుఖాలను తెలుసుకొని వారికి అవసరమైన రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులను ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారికి రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ దేగా మధు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మెంటా రమేష్, మహిళా అధ్యక్షురాలు మీనమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గడపగడపకు మన ప్రభుత్వం



**వింజమూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** వింజమూరు -2 సచివాలయ పరిధిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామని మండల వైసిపి కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమానికి జడ్పీటిసి సభ్యులు, ఎంపిపి , సొసైటీ ఛైర్మెన్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు , వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని రేవునూరి కోరారు .

## గురవయ్యశాలలో అన్నదాన కార్యక్రమం



**ముత్తుకూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త** మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీలో గురవయ్యశాలలో వినాయకుని విగ్రహం వద్ద ఏడుకొండలు బ్రదర్స్ ఉభయకర్తలుగా వ్యవహరించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని దేవుడి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. యూత్ సభ్యులు విగ్రహకమిటీ సభ్యులను వారు అభినందించారు.

## కృష్ణపట్నంలో అన్నదాన కార్యక్రమం

**ముత్తుకూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త** మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో శంబన్, బలిజ కులస్తులు సంయుక్తంగా శంబన్ వీధిలో ఏర్పాటు చేసిఉన్న వినాయకుడి విగ్రహం వద్ద ఆదివారం స్థానిక టిడిపి నాయకుడు రాగాల శివకృష్ణ, రాగాల జనార్ధన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండు వీధులతో పాటు ఇతర వీధి సభ్యులు కూడా ఆ విగ్రహం దగ్గరకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రికి ఊరేగింపు అనంతరం తెల్లవారుజామున వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## బలిజల ఐక్యత కోసం అన్ని వర్గాలను కలుపుకుపోవాలి



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** బలిజల ఐక్యత కోసం అన్ని వర్గాల సంఘాలను కలుపుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కకాపు సంక్షేమ సేన అధ్యక్షుడు బెల్లపు సుధామాధవ్ తెలిపారు. రాష్ట్రంలో పరిస్థితుల్లో మార్పులు జరుగుతుండడంతో రాష్ట్ర కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగుండి హరి రామ జోగయ్య పిలుపు మేరకు పాలకొల్లులో రాష్ట్ర స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని సుధామాధవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు, బలిజ, ఒంటరి, తెలగ సమూహంగా ఏర్పడి అన్ని సంఘాలతో అన్ని మతాల వారితో కలిసి ముందుకు వెళ్లి రాజ్యాధికారమే సాధనగా ముందుకు వెళ్దామని చెప్పారు. జనసేన పార్టీకి మద్ధతుగా ముందుకు వెళుతున్న కాపు సంక్షేమ శాఖకు అన్ని మతాల వారు కలిసి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే జనసేన రాజజ్యాధికారం సాధించినప్పుడే సాధ్యమన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి కాపు సంక్షేమ సేనను బలోపేతం చేస్తూ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సేన రాష్ట్ర నాయకులకు సుధామాధవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రుద్రభేమిలో పరమశివుని విగ్రహావిష్కరణ



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చింతాలమ్మ దేవస్థానం సమీపంలో ఉన్న రుద్రభూమిలో ఆదివారం పరమశివుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజల సహకారంతో సుందరంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి సత్యానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీహరి తీర్థ స్వామి, ఇనమడుగు శ్రీ రామకృష్ణానందాశ్రమ పీఠాధిపతులు కృష్ణానంద గిరి స్వామి , నెల్లూరులోని దత్తాత్రేయ మఠం పాఠాధిపతులు దయానందగిరి స్వామి, , మాతా అనంతానంత గిరి స్వాములు పాల్గొని ప్రజలకు పలు దివ్య సందేశాలను వివరించారు. ఈ రుద్రభూమిలో శివుని విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన ఏ. పద్మనాభరావు, వి. వెంకటసుబ్బారెడ్డి, పి. బలరామిరెడ్డిలను మఠాధిపతులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీపీ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, న్యాయవాది ఎన్‌వీ మహదేవశాస్త్రి, గ్రామస్తులు ఉన్నారు.

## ప్రశాంతంగా అక్షర చైతన్యం పరీక్షలు



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 17 కేంద్రాల్లో ఆదివారం అక్షర చైతన్యం పరీక్షలు వయోజనులకు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో ఏర్పాటు చేసిన ఈ పరీక్షా కేంద్రాలను పరిశీలకులుగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యవహరించారు. మండల విద్యాశాఖ అధికారి రహీమ్ కూడా ఈ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి ఏ విధంగా పరీక్షలు నిర్వహిస్తున్నారో నిశితంగా పరిశీలించారు. మండలంలో మొత్తం 884 మంది ఉండగా..841 మంది మాత్రమే ఆదివారం పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో తెలిపారు.

## అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు



**నెల్లూరు,సెప్టెంబరు24 ప్రభాతవార్త-విద్య** 10వ సీనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ చాంఫియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా పురుష, మహిళా జట్ల ఎంపికలను ఆదివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించారు. జిల్లా నలుమూలలనుండి సుమారు 150మందికిపైగా పురుష,మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలు ఎంపిక చేయటం జరిగిందని, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మలిరెడ్డి కోటారెడ్డి, సిహెచ్ కామేశ్వరిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటీలు, స్టేడియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెప్పాలి



**నెల్లూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో ఉన్న బీసీ ప్రధాన నేతలందరూ ఎస్సీ, ఎస్టీ ముస్లిం మైనార్టీ నేతలందరిని కలుపుకుని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏకతాటిపై సంఘటితంగా పనిచేస్తూ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాటుపడుతున్న పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆంధ్రప్రదేశ్ బీసీ కులాల సమన్వయ వేదిక నిర్ణయించింది. ఆదివారం నగరంలోని అరవింద్ నగర్‌లో ఉన్న మన హాస్పిటల్‌లోని సమావేశ మందిరంలో ఏపీ బీసీ కులాల సమన్వయ వేదిక ముఖ్య కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీ కులాల నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బహుజనులందరూ కలిసికట్టుగా పనిచేసి అందరిని సంఘటిత పరిచి ప్రజా వ్యతిరేక పోరాటాలకు సంసిద్ధులను చేయడమే కాకుండా వారికి న్యాయం జరిగే పోరాడేందుకు రానున్న ఎన్నికల్లో ప్రజా అభ్యున్నతికి కృషి చేసే పార్టీకి మద్ధతు ఇవ్వాలని వారు నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా బిల్లు ఎప్పుడో 30 ఏళ్ళనాడు ప్రవేశపెట్టారని ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టింది కాదని, ఇప్పుడు ఈ ప్రభుత్వం మహిళా ఓట్లను కొల్లగొట్టడానికి చెపుతున్న కుంటిసాకన్నారు, మహిళలకు రిజర్వేషన్ ఆమోదం పొందాలంటే మహిళలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పిస్తేనే బహుజనుల ఆమోదం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఏపీ బీసీ కులాల సమన్వయ వేదిక నాయకులు మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య, సీనియర్ న్యాయవాది తన్నీరు కోటయ్య, రేగలగడ్డ సంజీవయ్య, నాశిన భాస్కర్, మాదాల వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు కొమారి విజయమ్మ, సోమా అనూరాధ, మారం వెంకటేశ్వర్లు, దొనిపురి కోటేశ్వరరావు, సోమా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా అన్నదానం

**విడవలూరు, సెప్టెంబరు 24,ప్రభాతవార్త** మండల కేంద్రమైన అరుంధతివాడ కాలనీలో వినాయక చవితి సందర్భంగా ఆదివారం అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. అదే విధంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా కప్పల పెంచలయ్య, భూదేవమ్మ, శ్రీనివాసులు, సౌభాగ్యంలు వ్యవహారించారు.

## ఘనంగా గణనాధుని వేడుకలు



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని 11 వవార్డులో వార్డు కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో గణనాధుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. హౌస్ తోటలోని సిండికేటు బ్యాంకు వీధిలో ఏర్పాటు చేసి వున్న గణనాధుని విగ్రహం వద్ద స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గణనాధుని విగ్రహం వద్ద పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమాలు,ఉట్టి కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కోలహలంగా రాంపు వద్ద నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో యువకులు పెద్దెఎత్తున పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డికి దమ్ము,ధైర్యం వుంటే బిజెపిని విమర్శించాలి




**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** సినీ నటుడు, వైసిపి నాయకులు పోసాని కృష్ణ మురళి ఒక బేవర్స్, ఒక లఫూట్ గాడని వాడు మా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిని విమర్శించే స్థాయి కాదని నీ చేత మాట్లాడించే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దమ్ము, ధైర్యం వుంటే బిజెపి పార్టీని విమర్శించి చూడాలని బిజెపి నేతలు సవాల్ విసిరారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందంలు మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి గతంలో బిజెపి నేషనల్ సెక్రటరీగాను, పలు రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌లుగా పార్టీకి విశేష సేవలందించారన్నారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితిలో తన వాణిని వినిపించి శభాష్ అనిపించుకున్న ఎన్టీఆర్ తనయరాలుగా గుర్తింపు వుందన్నారు. అలాంటి నాయకురాలిపై పోసాని కృష్ణమురళి అర్థంపర్థంలేని విమర్శలు చేయడం తగదని హెచ్చరించారు. మద్యం విక్రయాలలో రాష్ట్రంలో 61 వేల కోట్ల రూపాయలు రాబడి వస్తుండగా 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే ప్రభుత్వ ఖజానానికి జమ చేస్తూ మిగిలిన 31 వేల కోట్ల రూపాయలు ఎక్కడికి వెళ్తున్నాయని పురంధేశ్వరి ప్రశ్నించారన్నారు. సమాధానం చెప్పలేని ఈ వైసిపి నాయకులు పోసాని ద్వారా విమర్శలు చేయించడం జరిగిందన్నారు. మద్యం విక్రయాలలో లూటీ చేయడం వాస్తవం కాదా అని సిబిసిఐడిపై విచారణ జరిపించాలని పురంధేశ్వరి కోరారన్నారు. ఈ విచారణ జరిగితే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని మీడియా ద్వారా ప్రశ్నించారన్నారు. పురంధేశ్వరి మాటలకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం లేక చోటమోటా లుచ్ఛా వెదవ అయిన పోసాని కృష్ణమురళి చేత జగన్ స్క్రిప్ట్ రాసి చదివించాడని విమర్శించారు. సియం జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కాళ్లు పట్టుకొని రావడం, ఇక్కడికి వస్తే మా పార్టీని, మా నాయకులను విమర్శించడం తగదని హెచ్చరికలు చేశారు. మోడీ, అమిత్‌షాను విమర్శిస్తే ఒకలా, పురంధేశ్వరి ఒకలా కాదన్నారు. బిజెపి సిద్ధాంతాలకు అణుగుణంగానే పురంధేశ్వరిని రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమించారన్నారు. పురంధేశ్వరిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మీకు, చంద్రబాబుకు పడకపోతే ఏదైనా విమర్శించండి దానిలో పురంధేశ్వరిని కలిపితే సహించేదిలేదన్నారు. జగన్ అవినీతికి ఆనవాలుగా 40 వేల కోట్ల రూపాయలు ఈడి అటాచ్‌మెంట్ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్‌తో వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఆ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలను ఎందుకు ప్రభుత్వం పరిశీలించడం లేదని అక్కడ మౌళిక వసతులు వున్నాయా లేదా ఎందుకు ప్రజలకు వివరించడం లేదని ప్రశ్నించారు. ఇసుక మాఫియా,గ్రావెల్ మాఫియా, మద్యం మాఫియా, ల్యాండ్ మాఫియా కేరాఫ్ అడ్రస్ వైసిపి నాయకులని ఆరోపించారు. బిజెపి పార్టీలను చూడదని అధికారం వున్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం చాలా నిధులు కేటాయించి అభివృద్ధికి దోహదపడిందన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు నీతి నిజాయితీగా వ్యవహరిస్తున్నారని చౌకబారు అవినీతి ఆరోపణలు స్థాయి మాది కాదన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఒక్క పరిశ్రమ అయినా నిర్మించారా ఎంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని భూములలో మధ్యతరగతి రైతులను నిట్టనిలువునా ముంచారని, ఉన్న పరిశ్రమలు కూడా జగన్ పుణ్యమా అని పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా జగన్ దిగజారుడు రాజకీయాలు మానుకొని పిచ్చివాళ్ల చేత ప్రకటనలు ఇప్పించడం మానుకోవాలన్నారు. చేసిన ఆరోపణలు తక్షణమే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పకుంటే తాము రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మురళికృష్ణ, కిసాన్ మోర్చ అధ్యక్షులు తిరుపతిస్వామి, ప్రధాన కార్యదర్శి మంద కిరణ్, పరుసు వెంకటేశ్వర్లు, ఉదయలక్ష్మి, వెంకటరెడ్డి, భాస్కర్, బెల్లంకొండ మాల్యాద్రి, వేణు, కుట్టుబోయిన మాధవరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో హిందూ మత సమ్మేళనం



**బిట్రగుంట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం 7వ నగర సంకీర్తన, హిందూ మత సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు దత్తాత్రేయ పీఠాధిపతి శ్రీమాతా అనంతగిరి స్వామి మాట్లాడుతూ కొండబిట్రగుంటలో గత ఆరు సంవత్సరాల నుంచి నగర సంకీర్తన ద్వారా భజన బృందాలు, భరతమాత పూజ, ఇంటింట హిందూ ధర్మ ప్రచారం, ధర్మరక్షా బంధన్, సామూహిక హారతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంతకుముందు కొండబిట్రగుంట చుట్టు నగరసంకీర్తనతో మారుమోగింది. ఈ కార్యక్రమం సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర శాఖ బాధ్యులు కొండారెడ్డి, కొండూరు ఈశ్వరయ్య, కొమ్మిశెట్టి కార్తికేయ, శ్యామ్‌కుమార్, ఎన్.అనంతలక్ష్మి, పలువురు పాల్గొన్నారు.

## తెదేపానేత మృతి-పలువురి సంతాపం



**వలేటివారిపాలెం సెప్టెంబరు 24, ప్రభాతవార్త** మండలంలోని అంకభూపాలపురం నివాసి తెదేపా సీనియర్ నేత బత్తుల పెదరామయ్య (85) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు.ఈ సమాచారం తెలుసుకున్న తెదేపా కందుకూరు తెదేపా ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి ప్రకటించారు.మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినంసింహం, సీనియర్ అడ్వకేట్ ప్రగడా శ్రీనివా సులు, స్థానిక తెదేపా నేతలు పిన్నిక కిష్టయ్య,చెంచు శ్రీను, ప్రగడ వెంకయ్య తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లాయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మృతుడు పెదరా మయ్య గ్రామానికి చేసిన సేవలు గుర్తుచేశారు.తెలుగుదేశం పార్టీలో ఆయన మంచి నాయకుడుగా గురి_ంపు పొందినట్లు తెలిపారు. కార్మిక సొసైటీ ప్రసిడెంట్‌గా పనిచేసినట్లు తెలిపారు.వడ్డెర సామాజికవర్గంతోపాటు గ్రామాభివృద్ధికి ఆయన ఇతోధికంగాసేవలు అందించారన్నారు.

## గంగదేవిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

**సైదాపురం, సెప్టెంబరు 24,ప్రభాతవార్త** గంగదేవిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమం వైద్య సిబ్బంది, వాలంటీర్లు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు జనార్ధన్ మాట్లాడుతూ మండలంలో జగనన్న సురక్ష సర్వే పక్కాగా అమలు చేయం జరుగుతుందని తెలిపారు.

## అఖండ జ్యోతిని వెలిగించిన ధర్మవరం



**నెల్లూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలు నుండి వెంటనే విడుదల అవ్వాలని నగరంలోని సంతపేటలో ఉన్న శివాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు అఖండజ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబుకి త్వరితగతిన బెయిలు మంజూరు కావాలని నేడు శివాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, కల్వకుంట్ల భాస్కర్, మన్నార్‌స్వామి, సరోజనమ్మ, వజ్రావతమ్ము, కోటపాటి రాజ, పూంగవనం శివ, గురుప్రసాద్, బాలచంద్ర, క్రిష్ణ, ఆర్కాట్ శ్రీనివాసులు, సుదా, మునిశంకర్, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజను పరిధిలోని టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు జహీర్‌భాష జ్యోతి నగర్ నుండి కసుమూరు దర్గా వరకు నిర్వహిస్తున్న పాదయాత్రలో ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొని సంఘీభావం ప్రకటించాడు. ఈ పాదయాత్రలో ఎమ్మెల్యేతోపాటు జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, బూడిద పురుషోత్తంయాదవ్, శివాచారి, కృష్ణారెడ్డి, వలిపి దయాకర్, అస్లాం,ఇలియాజ్, మునాఫ్, ఇమ్రాన్, సత్తార్, సిద్ధయ్య, బాలకృష్ణయాదవ్,జావీద్, రాజేష్,శంకర్,జాకీర్, సాహుల్,సమీర్,రోషన్, చిట్టిబాబు, ఆరిఫ్, సతీష్, శివ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు త్వరగా బెయిల్ రావాలని ప్రత్యేక ప్రార్థనలు



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 24,ప్రభాతవార్త** మండలంలోని వరకవిపూడి గ్రామంలో ఆదివారం మండల టీడీపీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు బాప్టిస్టు చర్చ్‌లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రార్థనలు జరిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వైకాపా దుర్మార్గపు చర్యలను తీవ్రంగా వారు ఖండించారు. అనేక కేసులలో ఉన్న వ్యక్తి బెయిల్‌పై ఉంటూ మన రాష్ట్రాన్ని పరిపాలించడం మన దౌర్భాగ్యం అన్నారు. భారత రాజ్యాంగ విలువలను కాలరాసి ప్రజాస్వామ్యంలో పోలీసు వ్యవస్థకు తూట్లు పొడిచారని, పోలీసులు కూడా అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని వారిప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, నెల్లిపూడి సుధాకర్, మండల ఎస్సీ సెల్ ప్రతినిధులు ఇంగిలాల వెంకట చైతన్య, ఊటుకూరు అవినాష్, దారా వెంకటేశ్వర్లు, చింతా సీతారామయ్య, కోటేశ్వరరావు, ఊటుకూరు శ్రీనివాసులు, చావా కోటయ్య నాయుడు, చుక్కపల్లి మల్లిఖార్జున్, వేళ్ళ రవీంద్ర, ఖాతారి వెంకయ్య, బీసీ సెల్ నాయకులు రాములు, తెలుగు యువత ప్రతినిధి కిరణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం ద్రోహి సియం జగన్మోహన్‌రెడ్డి



**కావలి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త** ముస్లిం ద్రోహి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు విమర్శించారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాలేపాటి ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలేనిరాహారదీక్షలు ఆదివారం నాటికి 11వ రోజుకు చేరాయి. కావలి నియోజకవర్గ స్థాయిలోని ముస్లిం మైనార్టీ నేతలు, మైనార్టీ విభాగం సభ్యులు, టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మాలేపాటి దీక్షలో కూర్చున్నారు. మైనార్టీ మహిళలు 'జగన్ హటావో-చంద్రబాబు బచావో'', 'మేము సైతం-బాబు కోసం', 'సైకో పోవాలి-సైకిల్ రావాలి', 'తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి', 'మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ మహిళలు మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ముస్లింలకు ఏమి చేశారని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో వస్తున్న దుల్హన్ పథకం, రంజాన్ తోఫా, దుకాన్ మకాన్ వంటి పథకాలను జగన్ రద్దు చేసి అన్యాయం చేశారన్నారు. రాబోయే ఎన్నికలలో ముస్లిం మైనార్టీ ఓటర్లు తెలుగుదేశం పార్టీ వైపు వుంటారని స్పష్టం చేశారు. దీక్ష ముగింపు సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ముస్లిం మైనార్టీ మహిళల దీక్షకు అధిక సంఖ్యలో తరలివచ్చిన మైనార్టీ సోదర, సోదరీమణులందరికి ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. కావలి పట్టణంలో అమృత పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి తరిమికొట్టే బాధ్యత మనమందరం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరులో జామచెట్లు పంపిణీ



సైదాపురం, సెప్టెంబరు 24,ప్రభాతవార్త మండల పరిధిలోని గిద్దలూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు ఆధ్వర్యంలో బీజేపీ ప్రవేశపెట్టిన మన్‌కిబాత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇంటింటికి తైవాన్ జామ చెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి నెల చివరి ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహిస్తున్న పక్షోత్సవాలు కార్యక్రమల ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబరు 2వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో గిరిజనులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, శోభన్‌బాబు, వెంకటరమణారెడ్డి, నరసింహులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.